# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 69 సంచిక 32
12-8-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# తిరుపతి ఎన్నికకు అప్పుడే ప్రయత్నం!

తెలుగుదేశం సభ్యుడు డాక్టర్ చింతా మోహన్ రాజీనామావల్ల తిరుపతి పార్లమెంటు స్థానం ఖాళీఅయింది. దానికి ఉప ఎన్నిక జరగాలి. ఎప్పుడు జరుగుతుందో ఏమో తెలియదుగాని, తెలుగుదేశం నాయకులుమాత్రం ఇప్పటినుంచే పరిస్థితులు పరిశీలనను, ముందుగానే ముఖ్యులతో సంబంధాలు పెట్టుకొనుటకు పర్యటనలను ప్రారంభించారు. కర్షకపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎల్. చంద్రశేఖరనాయుడు, అటవీశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, వారికితోడుగా కార్మిక మునిసిపాలిటీల మంత్రి శ్రీ వి. వి. మోహన్‌రెడ్డిగారలు 14 తేది సూళ్ళూరుపేట, వెంకటగిరి ప్రాంతాలు తొంగిచూడబోతున్నారు. గాలి -గారి కలిసివస్తున్నారు కాబట్టి ఇది తిరుపతి ఉపఎన్నిక సన్నాహమే. అనుమానం లేదు! తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో చిత్తూరుజిల్లాకు చెందిన ఐదు

## వెంకటగిరి, సూళ్లూరుపేట మీదనే కేంద్రీకరణ

శాసనసభ నియోజకవర్గాలు (కాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి, పుత్తూరు); నెల్లూరుజిల్లాలోని వెంకటగిరి, సూళ్ళూరుపేట నియోజకవర్గాలు చేరివున్నాయి. 1980 లో జనతా అభ్యర్థి బాలకృష్ణయ్య మీద కాంగ్రెస్‌అభ్యర్థి పసల పెంచలయ్య 1,55,806 ఓట్లతో దిగ్విజయం పొందితే; 1985 లో తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్ కాంగ్రెస్ అభ్యర్థి పెంచలయ్యమీద కేవలం 34,781 ఓట్ల మెజారిటీతో మాత్రం గెలువగలిగారు.

1985 లో చిత్తూరు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో మూడిండిలో (తిరుపతి, సత్యవేడు, నగరి) కాంగ్రెస్ అభ్యర్థి పెంచలయ్యకు మెజారిటీరాగా, తెలుగుదేశం అభ్యర్థి మోహన్‌కు కాళహస్తి, పుత్తూరులలో మాత్రం అధికంగా వచ్చాయి. ఆ ఐదు నియోజకవర్గాలలో కలిసి కాంగ్రెసు అభ్యర్థికంటే తెలుగుదేశం అభ్యర్థికి 11,476 ఓట్ల మెజారిటీమాత్రం వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థిని ముంచింది వెంకటగిరి, సూళ్ళూరుపేట నియోజకవర్గాలే. ఈ రెంటిలో కలిసి తెలుగుదేశం అభ్యర్థికి కాంగ్రెస్‌కంటే 23,189 ఓట్లు ఎక్కువ వచ్చాయి. ఈ రెంటిలోకూడా వెంకటగిరి సుమారు మూడువేలు మెజారిటీ ఇస్తే, ఒక్క సూళ్ళూరుపేట మాత్రమే ఇరవై వేలు ఓట్లు తెలుగుదేశం అభ్యర్థికి అధికంగా కుమ్మరించింది.

1985కు, ఇప్పటికి చిత్తూరు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి కొంత మార్పువుంది. గతపర్యాయం పార్లమెంటు ఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థికి 9500 ఓట్లు మెజారిటీ ఇచ్చిన కాళహస్తి నియోజకవర్గం మొన్న శాసనసభ ఉపఎన్నికలో 4418 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థికి విజయం చేకూర్చింది. ఈ లెక్క ప్రకారం ఆ ఒక్క నియోజకవర్గంలోనే

—కొరవ 12 వ పేజీలో

# సోమశిల: నిధులు, నీళ్లు రెండూ కొరతేనా?

ఆగస్టు 5 తేది శాసనసభలో సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నాలుగు ప్రశ్నలు వేశారు. అందులో ఒకటి-సోమశిల రిజర్వాయరులో 78 టి.ఎం.సి. నీటిని నిల్వ చేసినపుడు మునిగిపోయే భూములకు పరిహారంగా 25 కోట్ల రూపాయలు అవసరమనే విషయం నిజమేనా? రెండవది. పరిహారం చెల్లించి రిజర్వాయరు మట్టం 78 టి.ఎం.సి.కి తీసుకురాబడుతుందా?

ఈ రెండు ప్రశ్నలకు భారీ మధ్యతరగతి నీటివనరుల మంత్రి 'యస్' అని స్పష్టంగా సమాధానం చెప్పారు. అంటే పరిహారం 25 కోట్ల రూపాయలు చెల్లించి, రిజర్వాయరులో 78 టి. ఎం. సి. నీటిని నింపుతామని మంత్రిగారు సమాధానం చెప్పారన్నమాట.

కాని శాసనసభ వేదికనుండి మంత్రిగారిచ్చిన ఈ మాటను ఎంతవరకు నిలబెట్టుకోగలరో సందేహమే! సందేహమేమిటి, నిలబెట్టుకోలేరని ఖచ్చితంగా చెప్పవచ్చు. సభను తప్పుత్రోవ పట్టించారని మంత్రిగారు శ్రీనివాసులురెడ్డిగారిచేత శాసనసభ మరుసమావేశంలో సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదింపచేసుకోవలసి వచ్చినా ఆశ్చర్యంలేదు. అయితే మంత్రిగారు తప్పించుకోవడానికి ఆ ప్రశ్న జవాబుల్లోనే ఒకలోపం వుంది. పరిహారం ఎప్పటిలోపల చెల్లిస్తారు? రిజర్వాయరును 78 టి.ఎం.సి.కి ఎప్పుడు నింపుతారు? అని శ్రీనివాసులురెడ్డి స్పష్టంగా అడగలేదు. కాలనిర్ణయం లేదు కాబట్టి ఆ రెండుపనులూ ఈ సంవత్సరమే నెరవేర్చలేదని మంత్రిని ఎట్లా ఆక్షేపించడం?

మాకు తెలుస్తున్నదానినిబట్టి రిజర్వాయరు నిర్మాణపు పని సెప్టెంబరు ఆఖరుకు పూర్తికావచ్చునంటున్నారు. పన్నెండు క్రెస్ట్‌గేట్లలో ఏడు ఇప్పటికే బిగించారు; తక్కిన ఐదుకూడా త్వరలోబిగించగలమని అధికార్లు గట్టి నమ్మకంతో వున్నట్లుంది. అట్లనే ఆనకట్టమీద రోడ్డు నిర్మాణంకూడా పూర్తి అయినదంటున్నారు. అంతేకాక సెప్టెంబరు ఆఖరుకు 78 టి.ఎం.సి. నీటిని నిల్వచేయగల స్థితికి రిజర్వాయరు చేరుకోగలదని అధికార్ల విశ్వాసం.

కాని పరిహారం చెల్లింపుకు పైసలున్నట్లులేదు; అంటే ఈ సీజనులోగా పరిహారం చెల్లించి మునిగిపోయే భూములను ప్రభుత్వం తీసుకునే స్థితిలో లేదన్నమాట. దానివల్ల రిజర్వాయరు తయారైనా 78 టి. ఎం. సి. నీటిని నిల్వ చేయడానికి వీలుండదు. పరిహారం చెల్లించిన భూముల వరకు రిజర్వాయరులో ఎంత నీరు నిల్వ చేయడానికి వీలుంటుందో అంతే నిల్వ చేసుకోవాలి. ఆ మట్టం ఎంత వుంటుంది? 50 టి. ఎం. సి. వుండవచ్చునంటారు. సాంకేతిక నిపుణులు చెప్పవలసిన విషయం అది. అంటే ఈ సంవత్సరం రిజర్వాయరు పని పూర్తి అయినా 78 టి. ఎం. సి. నీరు నిల్వచేయడానికి వీలుండదని ఖచ్చితంగా చెప్పవచ్చు.

78 కాకపోయినా 50 టి. ఎం. సి. నీరైనా పెన్నలో లభ్యమవుతుందా అనేది ఒక సందేహం. గత సంవత్సరం రిజర్వా

-కొరవ 12 వ పేజీలో


Phone : 3666

## HEAVY DISCOUNT OFFER

**On all our Sales from 16-8-88 to 18-8-88**

**On the eve of our 31st Anniversary**

**HURRY UP!**

We thank all our esteemed customers & wellwishers who made this possible.

## REDDY & REDDY

**TRUNK ROAD - NELLORE**

Dealers : VOLTAS Refrigerators, Airconditioners, water heaters. Philips Audio products, Optonica & Enfield T. V's

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## ఆగస్టు 15-కాంగ్రెస్ ఏర్పాట్లు

రేపు ఆగస్టు 15 తో వలంటీర్య స్వాతంత్ర్య వార్షికోత్సవ సంబరాలు ముగుస్తాయి. ఈసందర్భాన్ని సరదాగా జరుపుకోవాలని ప్రతిపాదించారు శ్రీ ఆనం సంజీవరెడ్డి; జనార్దనరెడ్డి ఎవర్ రెడీ! కాంగ్రెస్ భవనంలో ఆగస్టు 15 తేదివారు జనావాందవంవంటి కార్యక్రమాలు భారీ ఎత్తున జరపడానికి ఏర్పాట్లు జోరుగాజరిగి పోతున్నాయి. కాంగ్రెస్‌వాదులందరినీ రమ్మంటున్నారు ఈ జంట నాయకులు.

## చంద్రబాబు

ముఖ్యమంత్రి ముద్దులల్లుడు, రాష్ట్రీ రక్షక పరిషత్ చేర్మన్ శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు 14 తేది జిల్లాకు వస్తున్నారు. తిరుపతి పార్లమెంట్ ఎన్నిక విజయావకాశాలపై అధ్యయనం కోసం జరుగుతున్న పర్యటనలట ఇది. పనిలో పనిగా బరిలో ఇళ్ళకాలనీ, సూళ్ళూరు పేటలో శిశుభవనం, నాయుడు పేట, వెంకటగిరిలో రైతు సమావేశాలలో పాల్గొంటారట.

తి. ప్ర. వ. చేర్మన్ శ్రీ నేగా నారసింహారెడ్డి అల్లుడు గారికి అట్టహాసంగా స్వాగతమిచ్చే ప్రయత్నాలలో తలమునకలుగా వున్నారు.

## మంత్రులు

అటవీమంత్రి శ్రీ గారి ముద్దుకృష్ణమ నాయుడు, మునిసిపల్‌మంత్రి శ్రీ బి. వి. మోహనరెడ్డికూడా 14 తేది జిల్లాకు వస్తున్నారు. అల్లుడుగారి తోడపెట్టుకని వుండి, జోమంతం పర్యటనే కార్యక్రమం.

## కొత్తకలెక్టరు

కొత్తకలెక్టర్ శ్రీ కొప్పుల రాజు 10 తేది ఉదయం చార్జి తీసుకున్నారు. చార్జి తీసుకోవడమేతడవు, ఫైళ్ళ పరిశీలనలో మునిగిపోయారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన గదినిండా ఫైళ్ళే! ప్రభుత్వ నిర్వహణలోని కార్పొరేషన్లు, రామసన్నవంటి సంస్థలన్నింటినీ ప్రక్కరోజే స్వయంగా సందర్శించారు.

రాజుగారి ఈ చురుకుదనం జిల్లాకు ఉపయోగపడుతుందని ఆశిద్దాం!

తెల్లమషూరి విత్తనోత్పత్తికి

## రైతులకు ఆహ్వానం

మద్రాసు 'ప్యారీ' కంపెనీవారి

మంచి ఫౌండేషన్ విత్తనములు సప్లయిచేసి మా కంపెనీ అగ్రిమెంటు చేసుకొని, అగ్రిమెంటు రేటుపై తిరిగి విత్తనాన్ని తీసుకొందురు. వివరములకు వెంటనే సంప్రదించండి.

వి. గంగరాజు

నం. 8 విజయలత షాపింగ్ కాంప్లెక్స్

ఎ. పి. సీడ్స్ ఎదురుగా

సుబేదారుపేట రోడ్, నెల్లూరు-524 001

# చంద్రమోహనరెడ్డి పథకం బెడిసికొట్టింది!

నాటక కథ అడ్డంతిరిగింది! పాపం, చంద్రమోహనరెడ్డి సర్వంధారపోసి, రెండు నెలలపాటు శ్రమించి, నిర్మించుకున్న తిమాసోధం ఒక్క ప్రభుత్వకలంపోటుతో కుప్పకూలిపోయింది.

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అవిశ్వాస తీర్మానం చర్చకు 11 తేది జరగవలసివున్న సమావేశాన్ని నిలిపివేయాలని ఆఖరినిముషంలో ప్రభుత్వం ఉత్తర్వు జారీచేయడంతో మామా అల్లుళ్ళు ఇంతకాలం వేసిన పథకాలు, రూపొందించిన ప్రణాళికలు విచ్ఛిన్నమైపోయాయి.

తెలుగుదేశం వారులు తనను అవిశ్వాసంపెట్టి దించకుండా, రెండు నెలల క్రితం చేర్మన్ శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డే తన వాళ్ళచేత అవిశ్వాసానికి నోటీసు ఇప్పించారు. దానిపై 11 తేది చర్చ జరగవలసివుంది. ఈ సమావేశానికి కోరం లేకుండాచేసి, తీర్మానం వీగిపోయింది అన్పిస్తే మరో ఏడాది తన పదవికి ఢోకా వుండదని చంద్రమోహనరెడ్డి తలపెట్టారు. అందుకోసం ఈ రెండు నెలలుగా ద్రవ్యాన్ని దక్షిణంలాగా ఖర్చుచేసి, డైరెక్టర్లను దేశయాత్రకు పంపి, విందులు, వినోదాలు, విలాసాలలో ముంచెత్తారు. ఆనం యువసోదరులిద్దరూ తలక్రిందుల తపస్సుచేసినా

> కోఆపరేటివ్ బ్యాంకు
> అవిశ్వాస యత్నానికి
> ప్రభుత్వచక్రం అడ్డం

చంద్రమోహనరెడ్డి డైరెక్టర్లు ఏ బీచ్‌రిసార్టు విశ్రాంతిలో వున్నారో కనుక్కోలేకపోయారు; ఒక్కరంటే ఒక్కరినికూడా తమవైపు త్రిప్పుకోలేకపోయారు.

ఈ పరిస్థితులలో చంద్రమోహనరెడ్డి పథకం ఫలించి, 11 తేది నుంచి పదవికి మరో ఏడాది ఢోకాలేకుండా ఉంటుందనే అందరూ నిర్ణయానికి వచ్చేశారు. విజయోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకోవాలని బొట్లు, గిఫ్టుల సేకరణలో మునిగిపోయివుండిన చంద్రమోహనరెడ్డి బృందాన్ని ఆనం యువసోదరులు దావుదెబ్బతీశారు. 11 తేది ఉదయం 9 గంటలవేళ సమావేశంపై ప్రభుత్వ స్టే ఉత్తర్వులు బ్యాంకుకు జారీ చేయించారు.

దానితో మొత్తం తమాషా అయిపోయింది. సమావేశంపై స్టే ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదని కొత్త కలెక్టరుకు, సహకార శాఖాధికారులకు ఎవరెంత మొర పెట్టుకున్నా అరణ్యరోదనే అయింది.

ఇప్పుడు చంద్రమోహనరెడ్డి తనకు జరిగిన అన్యాయంపై హైకోర్టుకు వెళ్ళాలి; కాని న్యాయనిర్ణయం ఎప్పుడువస్తుందో, అది ఎట్లావుంటుందో ముందుగా ఎవరూ వూహించలేరు. అప్పటివరకు పదిమంది డైరెక్టర్లను అజ్ఞాతవాసంలోవుంచి, మేపడం అలివియ్యే పనికాదు; వారిని వదిలితే ఆనం దేగలు కోడిపిల్లలను తన్నుకపోయినట్లు ఎత్తుకపోతారేమోనని భయం. ఈ రెండు నెలలకే చంద్రమోహనరెడ్డికి ఎన్నిలక్షలు ఖర్చయిందో చెప్పలేము; అసలే కటకట అననిరూపం; ఈదెబ్బతో మరీ సగమైపోయారు.

తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టడానికి ఎంతనీచానికైనా ఎట్లా దిగజారుతుందో ఈసంఘటన మరొకసారి రుజువుచేస్తుంది. అధికార దుర్వినియోగంతో పదవులు స్వాధీనం చేసుకొనవచ్చు;కాని ప్రజలుఇదంతాగమనిస్తూనే వుంటారనేసత్యాన్ని మరువకూడదు.

చంద్రమోహనరెడ్డికూడా పదవికోసం అంత విచ్చలవిడిగా ఖర్చుచేయడం అవసరమా? సమంజసమా? ★

## అన్నభక్తుడి ఆగమనం-అభిమానుల ఆగం

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు పాద రేణువులను పరమ పవిత్రంగా ఎంచి నెత్తిన చల్లుకునే అపర రామభక్త హనుమాన్, రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ శ్రీపతి రాజేశ్వర్ 11తేది నెల్లూరు వచ్చాడు. అన్నగారి నిత్య పాదసేవలో సహచరుడుగా వుండిన మన మునిసిపల్ చేర్మన్ శ్రీ ఓ. రమేష్‌రెడ్డి అభినందనలు స్వీకరించడానికి ఈ పర్యటన పెట్టుకున్నట్లుంది.

ఆయనరాకకు నెల్లూరులో ఎంత ఆగం జరిగిందంటే; స్టేషన్‌లోనే మొదలైంది స్వాగత సంరంభం. టౌన్‌లో ఆయన తిరిగినచోట్లల్లా బొట్లతోమార్మోగిపోయింది. గెస్ట్‌హౌస్‌లో అయితే సాక్షాత్తు ఎన్. టి. ఆరే వచ్చినట్లుండింది. ఆ కార్ల బారు, సందర్శకులరద్దీ చూస్తుంటే, పోలీసులు కూడా ఆ స్థాయిలోనే బందోబస్తు నిర్వహించి తమభక్తి చాటుకున్నారు.

రాజేశ్వర్‌గారు నోరు తెరిస్తే జై ఎన్టీఆర్, జై తెలుగునాడు అనేపదాలు తప్ప, ఇంకేమాటా రావడంలేదు.

-తరువ 7 వ పేజీలో

PHONE: 3372

కమ్మని రుచికి, సువాసనకు....

విజయ వక్కపొడికి

సాటి మరొకటి లేదు ✱

విజయ వక్కపొడి

ట్రంకురోడ్డు-నెల్లూరు



•• శ్రద్ధాంజలి

మా శ్రేయోభిలాషి

శ్రీ వంగల్లు రంగారెడ్డిగారు

1-8-88 తేది హఠాత్తుగా స్వర్గస్థులైనారు.

వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

డైనమిక్ బిల్డర్స్

E. 3-136, అరేరా కాలని

భోపాల్-మధ్యప్రదేశ్.

